తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 12-03-2024 | పేజీల్-12

### సికింద్రాబాద్-విశాఖపట్టణం మధ్య

# మరో వందేభారత్

## నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,మార్చ్11:** దేశంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే 12న మంగళవారం దేశవ్యాప్తంగా రూ.85,000 కోట్ల విలువైన 6 వేల ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. దీంతోపాటు దేశంలోని వివిధ స్టేషన్ల మధ్య 10 కొత్త వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. అయితే వీటిలో మన తెలుగు రాష్టాల్లోని సికింద్రాబాద్-విశాఖపట్టణం మధ్య నడవనున్న

మిగతా 2లో..

# సిరిసిల్ల కార్మికుల ఆందోళన

**రాజన్న సిరిసిల్ల,మార్చి11:** కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై చేనేత కార్మికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. తాజాగా బతుకమ్మ చీరలఆర్డర్లు, పెండింగ్ బకాయిలు రూ.200 కోట్లు వెంటనే విడుదల చేసి.. మరమగ్గాల కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ.. సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. కాంగ్రెస్ సర్కారు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వకుండా నేతన్నల పొట్టగొడుతున్నదని మండిపడ్డారు. నిధులు విడుదల చేసే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆందోళన కారులను పోలీసులు అరెస్ట్ చేశారు.



# నేటి నుంచే రంజాన్ ఉపవాస దీక్షలు

హైదరాబాద్,మార్చి11: ఈసారి సౌదీ అరేబియాలో మార్చి 10వ తేదీన ఆదివారం సాయంత్రం నెలవంక దర్శనం ఇచ్చింది. దీంతో 11వ తేదీ సోమవారం నుంచి అక్కడ చంద్రుడు దర్శనమివ్వనున్నాడు. భారతదేశం, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాల్లో మరుసటిరోజున

# మహిళా సదస్సుకు విస్తృత ఏర్పాట్లు

## లక్షమంది మహిళలు వచ్చే అవకాశం

## వారికి ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు

## అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,మార్చ్11: సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించనున్న రాష్ట్ర మహిళా సదస్సు ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత ఉన్నతాధికారులతో సోమవారం సమీక్షించారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ ఈ మహిళా సదస్సుకు దాదాపు ఒక లక్ష మంది స్వయం సహాయక మహిళా సభ్యులు పాల్గొంటున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని

మిగతా 2లో..




# వేడెక్కిన తెలంగాణ రాజకీయం

## నేడు మూడు పార్టీల ప్రచారహోరు

## కరీంనగర్‌లో కేసీఆర్ కదనభేరీ

## పరేడ్‌గ్రౌండ్స్‌లో కాంగ్రెస్ నారీశక్తి

## ఎల్బీ స్టేడియంలో అమిత్‌షా సమావేశం

**తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. కాంగ్రెస్÷-లోకి చేరికలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్, బిజెపిల్లోకి చేరికలు ఊపందుకున్నాయి. తాజా రాజకీయాలాతో బిఆర్ఎస్ దిక్కుతోచని స్థితికి వెళ్లింది. అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ నుంచి నేతలంతా వెళ్లిపోతున్నారు. మరోవైపు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ సభలతో రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. 12వ తేదీ ఈ మూడు పార్టీలు ముఖ్య కార్యక్రమాలను ప్రకటించాయి. తెలంగాణ పాలిటిక్స్‌లో 12వ తేదీ బిగ్ డే కానుంది.**

**జహైదరాబాద్,మార్చి11:**
మార్చి 12 తెలంగాణలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. ఒకేరోజు రంగంలోకి అమిత్ షా, రేవంత్ రెడ్డి , కేసీఆర్ దిగనున్నారు. మంగళవారం కాంగ్రెస్ , బీజేపీ , బీఆర్ఎస్ పోటా పోటీ సభలు నిర్వహించారు. షెడ్యూల్‌కు ముందే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పార్టీలు పూరిస్తున్నాయి. అభివృద్ధి పనుల ప్రారంభం, శంకు స్థాపనలతో సీఎం రేవంత్ స్పీడ్ పెంచారు. రేపు పరేడ్ గ్రౌండ్‌లో రేవంత్ మహిళాశక్తి సభ.. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ ముందే పథకాలను రేవంత్ ప్రారంభించేస్తున్నారు. అలాగే కరీంనగర్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కదన భేరి బహిరంగ సభ నిర్వహించనున్నారు. కాళేశ్వరంపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టి ఎన్నికలకు పార్టీని సిద్ధం చేసేలా కేసీఆర్ ప్రసంగించనున్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభ నిర్వహించనున్నారు. ఒకే రోజు మూడు ప్రధాన పార్టీల సభలతో ఆసక్తిగా తెలంగాణ రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

మిగతా 2లో..

## సికింద్రాబాద్-విశాఖపట్టణం మధ్య
# మరో వందేభారత్

మొదటిపేజీ తరువాయి..

రెండో వందే భారత్ రైలును కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ఇది రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రారంభంకానున్న మూడో వందే భారత్ రైలు కావడం విశేషం. ఈ ట్రైన్ ఈనెల 13 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ఈ రైలు వారానికి ఆరు రోజులు నడుస్తుంది. గురువారం మినహా, రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య మెరుగైన కనెక్టివిటీని అందించనుంది. రైలు నంబర్ 20707 ట్రైన్ సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ నుంచి ఉదయం 05:05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 01:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మరో రైలు నంబర్ 20708 ట్రైన్ విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం నుంచి మధ్యాహ్నం 02:35 గంటలకు బయలుదేరి రాత్రి 11:20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ వందే భారత్ రైలుతో పాటుగా 55 వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్ స్టాల్స్, 3 పీఎం గతిశక్తి కార్గో టెర్మినల్స్, 4 గూడ్స్ షెడ్స్, ఒక పీఎం జనౌషధి కేంద్రం, 2 రైల్ కోచ్ రెస్టారెంట్లను ప్రధాని ప్రారంభించనున్నారు. దీంతోపాటు కాజీపేట్- బల్లార్షా, కాజీపేట్- విజయవాడ మధ్యన నిర్మిస్తున్న మూడో లైన్‌లో రెండు మార్గాల్లోని రెండు సెక్షన్లలో పూర్తయిన ట్రాక్‌లను ప్రారంభించనున్నారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో పలు పనుల ప్రారంభం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ(పనీటతి), రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా సదస్సుకు
# విస్తృత ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

ఆదేశించారు. సదస్సు ప్రాంగణంలో సరిపడ సీట్లు, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ప్రాంగణ సమీపంలో ఆయా జిల్లాల నుండి వచ్చే బస్సులకు పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, గేట్ ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రాంగణంలో వారికి సిద్ధంగా ఉంచిన సీట్ల వద్దకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సదస్సులో పాల్గొనే ప్రజా ప్రతినిధులకు, పాల్గొంటున్న మహిళలకు సరిపడ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆమె పేర్కొన్నారు. మైక్ సిస్టం ఏర్పాటు, బ్యారికేడింగ్, ప్రత్యేక క్యూ లైన్ల తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు..ఈ సమావేశంలో డిజిపి రవి గుప్త, అడిషనల్ డీజీ అభిలాష బిస్త్, సిటీ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రోస్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, హైదరాబాద్ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్లు అనుదీప్ ,గౌతమ్ , సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరి కృష్ణ, సిటీ అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్ జిత్ మాన్, రోడ్లు భవనాలు శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఒకవైపు మండుతున్న ఎండ.. మరోవైపు అధికారుల నిర్లక్ష్యం
### - ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు

**నంగునూర్.ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తులు అధికారుల నిర్లక్ష్యం మూలంగా సరిగా డేటా ఎంట్రీ చేయకపోవడంతో సామాన్య ప్రజల మైన మేము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. దీనిపై ప్రభుత్వం పథకాలు అమలు కానీ లబ్ధిదారులు మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పడంతో సోమవారం నంగునూరు ఎంపీడీవో కార్యాలయం ముందు వందల మంది క్యూలో నిల్చుని ఎండలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో కొందరికి పథకాలు అమలు కావడంతో పథకాలు రానీ నిరుపేదలు అయోమయానికి గురై ఎంపీడీవో ఆఫీస్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కరెంటు బిల్లు పక్కింటి వారికి జీరో బిల్లు వచ్చినప్పటికీ తమకు ఎందుకు రాలేదని ఆవేదన గురవుతున్నారు. గ్యాస్ బిల్లు సైతం గ్రామాల్లో కొంతమందికి వచ్చాయని మాకెందుకు రాదని మేము నిరుపేదలమేనని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపేదలైన లబ్ధిదారుల డేటా ఎంట్రీని సరిగా చేసి ప్రభుత్వ పథకాలు అమలు అయ్యేలా చూడాలని ఆయా గ్రామాల నిరుపేదలు కోరుతున్నారు. ఆరు గ్యారంటీలు అందరికి అమలయ్యేలా చూడాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో హామీ ఇచ్చి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని లబ్ధిదారుల ఎంట్రీలో అలసత్వం ఎందుకని నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామానికి చెందిన పరమాండ్ల మల్లేశం ఆరోపించాడు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గ్రామానికి వచ్చి



లబ్ధిదారుల ఎంట్రీని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆఫీస్ చుట్టూ నిరుపేదలను తిప్పుకోవడం సమంజసం కాదని ఆరోపించారు.

## నేటి నుంచే
# రంజాన్ ఉపవాస దీక్షలు

మొదటిపేజీ తరువాయి..

చంద్రుడు దర్శనమిస్తాడు. అందుకే సౌదీ తర్వాతి రోజు నుంచి మన దేశంలో ఉపవాస దీక్షలు ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మన దేశంలో 12వ తేదీ నుంచి మంగళవారం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మాసంలో ప్రపంచంలోని ముస్లింలందరూ ఉపవాస దీక్షను కొనసాగిస్తారు. ఇస్లాం మతం ఆచారాల ప్రకారం, ఉపవాసాన్ని విరమించడానికి, ఉపవాసం ప్రారంభించే ముందు సెహ్రీ, ఇఫ్తార్ నిర్వహిస్తారు. ముస్లింలు ఈ నెల అంతా ఉపవాసం ఉంటారు.



ఇందులో సూర్యోదయానికి ముందు సెహ్రీని, సాయంత్రం ఇఫ్తార్ తింటారు. సెహ్రీ సమయంలో పొరపాటున కూడా ఈ పదార్థాలు తినవద్దని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం.సెహ్రీ సమయంలో మీరు తృణధాన్యాల అల్పాహారం తినకుండా ఉండాలి. శరీరానికి కావాల్సిన దానికంటే చాలా ఎక్కువ షుగర్ ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీ రక్తంలో చక్కెర వేగంగా పెరుగుతుంది. ఇది మంచిది కాదు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.చికెన్ ఫ్రై, సమోసా, పకోడాలు లేదా చిప్స్ మీకు రుచికరంగా అనిపించవచ్చు, కానీ అవి ఉపవాస సమయంలో మీకు సమస్యగా మారవచ్చు. దీని వల్ల కడుపు ఉబ్బరం, అజీర్తి, ఎసిడిటీ వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అటువంటి పరిస్థితిలో సెహ్రీ సమయంలో వీటిని కూడా తినడం మానుకోండి.సెహ్రీ సమయంలో మీరు శీతల పానీయాలు, సోడా వంటి ప్రమాదకరమైన పానీయాలను తీసుకోకూడదు. అవి అధిక చక్కెరను కలిగి ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచుతాయి. అంతేకాకుండా, వీటిని తాగడం ద్వారా రోజంతా ఆకలి, ఇతర కోరికలను ఎదుర్కోవలసి ఉంటుంది.సెహ్రీ సమయంలో పిజ్జా, బర్గర్, చీజ్ మొదలైన కొవ్వు పదార్థాలు కూడా తినకూడదు. ఇది అజీర్ణానికి కారణమవుతుంది. జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది కాబట్టి, మీరు రోజంతా అసౌకర్యంగా ఉండవచ్చు. ఉపవాస సమయంలో భగవంతుడిని ఆరాధించడంలో కూడా ఇది ఆటంకంగా మారుతుంది.మీరు స్పైసీ ఫుడ్‌ను ఎంతగా ఇష్టపడినా, సెహ్రీ సమయంలో అలాంటి ఆహారాన్ని తినడం వల్ల మీ కడుపు, ఛాతీలో మంట వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల లైట్ ఫుడ్‌ను తీసుకోవడం మంచిది. సెహ్రీ సమయంలో మీరు కెఫీన్ ఉన్న వస్తువులను కూడా తీసుకోకూడదు. ఇది శరీరంలో నిర్జలీకరణానికి కారణమవుతుంది. మీరు రోజంతా దాహంతో బాధపడవచ్చు. మీరు టీ లేదా కాఫీని ఎక్కువగా తీసుకుంటే అవి మీ శరీరం నుంచి నీటిని పీల్చుకుంటాయి.

# సాగు నీటి కోసం రైతుల ధర్నా
### సిద్దిపేట- హన్మకొండ రహదారి రాంపూర్ క్రాసింగ్ వద్ద రోడ్డు పై ఆగిన వాహనాలు

**నంగునూరు . ప్రజా జ్యోతి**

నంగునూరు పెద్దవాగు పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. దీంతో సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయని రంగనాయక సాగర్ నుంచి సాగునీరు సకాలంలో వదలక పోవడంతో వల్ల రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి. సుమారు గంటకు పైగా రాస్తారోకో చేసిన అనంతరం రాజగోపాల్ పేట ఎస్సై భాస్కర్ రెడ్డి అక్కడ చేరుకొని రైతులకు నచ్చచెప్పిన వినలేదు. దీంతో ఎస్ఐ ఇరిగేషన్ డీఈ చంద్రశేఖర్‌కు ఫోన్ చేయడంతో అతను అక్కడకు చేరుకున్నారు. ఈ



తమ పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆగ్రహించిన రైతులు సిద్దిపేట-హనుమకొండ రహదారిపై రాంపూర్ క్రాసింగ్ వద్ద గణపురం అక్కినపల్లి గ్రామాల రైతులు సోమవారం నాడు రాస్తారోకో చేశారు. ఈ రాస్తారోకో



సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ%% రంగనాయక సాగర్‌లో సరైన నీరు లేక విడవలేకపోతున్నామని సాగుకు సరిపోయే నీటిని రెండు మూడు రోజుల్లో పెద్ద వాగులోకి వదులుతామని తెలపడంతో రైతులు రాస్తారోకోను విరమింపజేశారు. రాస్తారోకో చేసిన రైతులకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్ద సోమిరెడ్డి నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ మద్దతు పలికారు. ఈ రాస్తారోకోలో రైతులు సత్యనారాయణ రెడ్డి సుధాకర్ రామ్ రెడ్డి నాగేంద్రం యాదగిరి సదానందంలతో పాటు 50 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని వెంటే మేమంతా మోదీ కుటుంబ సభ్యులమే

## జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :**
ప్రధాన మంత్రి మోదీకి 140 కోట్ల మంది కుటుంబ సభ్యులం ఉన్నామని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లో మోదీ మా అన్న ప్లే కార్డ్స్ తో



మెదక్ పట్టణము లోని రాందాస్ %ఇ% రోడ్ వద్ద ప్రదర్శన చేశారు.కాంగ్రెస్ పార్టీ మోదీ కి కుటుంబం లేదు అని కించపరిచినందువల్ల 140 కోట్ల మంది నా కుటుంబసభ్యులే అని బావించి దేశం లోని వ్యక్తులందరికి సంక్షేమ పథకాలను అందిస్తున్న నరేంద్ర మోదీకి సంపూర్ణ మద్ధతు గా ఈ ప్రదర్శన చేస్తున్నట్టు తెలిపారు.జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అర్జేడి నేత లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మోదీకి మద్దతుగా "మోదీ మా అన్న. మేము మోదీ కుటుంబ సభ్యులం" అంటూ ప్లకార్డ్స్ ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు.ప్రపంచ దేశాలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న మోదీ పట్ల లాలూప్రసాద్ యాదవ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని అన్నాను. మోదీ మేరా భారత్ - మేరా పరివార్ అనే భావనతో జీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుని తో పాటు పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, ఎం ఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్ , సత్యనారాయణ , శ్రీనివాస్ గౌడ్ , మధు , సుధాకర్ , సతీష్ , ప్రభాకర్ , రంజిత్ రెడ్డి , రాములు , శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో చాలీచాలని బెడ్లు, సరిపడ భవనం లేక రోగుల ఇక్కట్లు

అల్లాదుర్గం మార్చ్ 11 (ప్రజాజ్యోతి)
ఎన్నో ఏళ్లు క్రితం అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పడిన చాలీచాలని బెడ్లు, ఇరుకైన భవనాలతో ఇప్పటికి ఇలాగే కొనసాగుతుందని ప్రభుత్వాలు మారుతున్న ఆసుపత్రి అభివృద్ధి శూన్యమని అల్లాదుర్గం





నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆసుపత్రి సందర్శించి పేషెంట్లు పడుతున్న ఇబ్బందులు గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ కార్యాలయం లు ఇక్కడే ఉండడంతో నాలుగు మండలాల ప్రజలు ఇక్కడికి వస్తుంటారని ఈ ప్రాంత ఆస్పత్రి లో మౌలిక వసతులు కల్పనల్లో న్యాయం జరగడం లేదని గత కొన్నేళ్ల క్రితం ఉన్న వసతులు ఇప్పటికి కొనసాగుతున్నాయని, రోడ్డు వెడల్పులోభాగంగా ఆసుపత్రి భవనం సగం కూల్చడంతో ఆసుపత్రి కి వచ్చే రోగులకు చాలీచాలని గదులతో సరైన బెడ్ల సదుపాయం లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా మంత్రి గారు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి 50 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్ది ఈ ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

# అధికారులు ప్రోటోకాల్ పాటించకపోతే చర్యలు తప్పవు గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు అందుబాటులో ఉండాలి

## గిరిజన ఎంపీపీ, జెడ్పిటిసికి కి అవమానం.. అభివృద్ధి కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించాలి

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంకట్రావుపేట్ గేట్ కు తరలించాలని ఏకగ్రీవ తీర్మానం

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి11**
అధికారులు ప్రోటో కాల్ పాటించకపోతే చర్యలు తప్పవని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో సాధారణ సర్వసభ్య సమావేశం కి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశానికి ఎంపీపీ రాజు



నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గడిచిన మూడు నెలలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు సభకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సర్పంచులు గ్రామాల్లో లేకపోవడంతో స్పెషల్ అధికారులు గ్రామాలలో అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఆమె అన్నారు. గత సాధారణ సర్వసభ సమావేశంలో తీర్మానాలు చేసిన ఈ సమావేశంలో కూడా పనులు అమలు కాకపోవడంతో అధికారులపై అసానం వ్యక్తం చేశారు. ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు .మండలంలో 9 మంది స్పెషల్ ఆఫీసర్లు ఉండగా పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందజేయాలని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం కింద 33 పనులు కు కోటి 42 లక్షలతో మంజురూ అయ్యయాని ఆమె అన్నారు. మిషన్ భగీరథ పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారం సరికాదని నియోజకవర్గ మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందుతుందని సాధారణ సర్వసభ సమావేశంలో మిషన్ భగీరథ అధికారులు ప్రతి గ్రామంలో త్రాగునీరు వస్తున్నాయని సభకు తెలిపారు. ఎంపీటీసీ సునీత కిషన్ నాయక్ మహ్మద్ నగర్ ఎస్సీ వాడలో గత కొన్ని రోజులుగా త్రాగునీరు రావడంలేదని తెలిపారు. మిషన్ భగీరథ నీరు వ్యవసాయానికి వాడుతున్నారని, మొట్రాజ్ పల్లి లోని ఓ చెరువు శిఖ%శీ% కబ్జాకు గురవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కౌడిపల్లి లో సామాజిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి రావడంతో ఇక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంకట్రావు పేటకు తరలించాలని ముట్రాజ్ పల్లి ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్



ప్రతిపాదన చేయగా సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు.

**గిరిజన ఎంపీపీ జడ్పిటిసి లకు అవమానం**

ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో ఎంపీపీ రాజు నాయక్ జెడ్పిటిసి సభ్యురాలు కవిత అమర్ సింగ్ లకు సమాచారం అందించకుండానే కార్యక్రమాలు చేపడుతున్నారని వాపోయారు దీంతో ఎమ్మెల్యే సునీత రెడ్డి స్పందించి ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ తప్పకుండా పాటించాలని ఇకనుండి నిర్వహించే కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

**మిషన్ భగీరథ భేష్**

కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పై చేస్తున్న అసత్య ప్రచారాలు సరికాదని సునీత రెడ్డి ఖండించారు ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందుతుందని తెలిపారు ఇలాంటి వాటిని ప్రభుత్వం తప్పుతోవ పట్టియడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కవిత అమర్ సింగ్, తహసిల్దార్ ఆంజనేయులు ,ఎంపీడీవో శ్రీనివాస్ ,పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి ,జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ హైమద్, ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బియ్యం డెలివరీ లో జిల్లాను ముందు వరుసలో ఉంచాలి

## శాఖ పనితీరు ఆదర్శనియంగా ఉండాలి

## జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి : మార్చి 11,2024, పౌరసరఫరా శాఖ పనితీరు జిల్లాను ముందు వరుసలో నిలపాలని, రోజు వారి బియ్యం డెలివరిలపై సమీక్ష



ఆదర్శ నియంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లాలోని ఖరీఫ్ 2023-24 బియ్యం డెలివరి మరియు రబి 2022-23 టెండర్ అయిన దాన్యం అప్పగింతపైన మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసిన రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ హాలులో మిల్లర్లూ బియ్యం డెలివేరి,యాసంగి రబి 2022-23 ధాన్యం వెనువెంటనే అప్పగించుట వానాకాలం దాన్యం బియ్యం అప్పగించాలని మరియు టెండర్ పూర్తి అయిన యాసంగి రబి 2022-23 ధాన్యం వెనువెంటనే అప్పగించేలా చర్యలు సంబంధిత వాటిపై రైస్ మిల్లర్స్ సివిల్ సప్లై అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పౌరసరఫరాల శాఖ పనితీరు ఆదర్శనీయంగా ఉండాలని రబి 2021-22. ఖరీవ్ 2021-22 ధాన్యం బియ్యం అప్పగింతలు పెండింగ్ ఉన్న మిల్లర్లు ఏప్రిల్ 30 తారీకు 2024 లోగా డెలివరి పూర్తి చేయాలని, అప్పటికి పెండింగ్ ఉన్న మిల్లర్ల పై కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేస్తామని హెచ్చరించారు. బియ్యం డెలివరి లో చేసి రోజు వారి నివేదికలు అందజేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా మేనేజర్ లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మరావు, జిల్లా మేనేజర్, సివిల్ సప్లీస్ హరికృష్ణ, సహాయ పౌర సరఫరాల అధికారి అరవింద్ రెడ్డి, డిస్ట్రిక్ట్ రైస్ మిల్లెర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ చంద్రపాల్ , ప్రణిత రెడ్డి, రాజేశ్వరి, డిప్యూటీ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు

మల్దకల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 11 :
విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడి పై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. ఈ ఘటన మల్దకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకోవడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై సురేష్ గౌడ్ తెలిసిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని విఠాలపురంలో ఓ ప్రభుత్వ పాఠశాలలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడి విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని విద్యార్థులు తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు శనివారం పోలీస్ స్టేషన్ లో ఉపాధ్యాయుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. బాలికలను కౌన్సెలింగ్ నిమిత్తం భరోసా కేంద్రానికి తరలించారు.

## తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్

### – బిఆర్ఎస్ పార్టీని వీడిన ప్రముఖులు

**మహబూబ్ నగర్ మార్చి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ శాంతన్న యాదవ్, నరసింహులు యాదవ్ నాయకత్వంలో భారీగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు సోమ వారం సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు డా. చల్లా వంశీచంద్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వాళ్ళ కుటుంబ పాలనలో విసిగి వేసారి పోయారని, ఏ నాయకుడికి బిఆర్ఎస్






పార్టీలో గౌరవం లేక, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాలకు వచ్చిన నాయకులంతా కూడా కేసిఆర్ కేటిఆర్ లు గత పది సంవత్సరాలుగా అవలంభించిన అణచివేత ధోరణి తో బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నేతలంతా ప్రజలకు ఎలాంటి సేవలు చేయలేకపోయారని, ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన నాయకులంతా, ఎమ్మెల్యేల మంత్రుల పెత్తనంతో విసిగిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖులు ఎస్ శాంతన్న యాదవ్ జిల్లా గొర్రెల పెంపకపు సహకార సంఘం చైర్మన్, పి వసంత నరసింహులు యాదవ్ ఎక్స్ జెడ్పిటిసి మహబూబ్ నగర్, శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, కె అనిత పాండురంగారెడ్డి వైస్ ఎంపీపీ మహబూబ్ నగర్, లావణ్య వెంకటేష్ యాదవ్ ఎంపీటీసీ రామచంద్రాపూర్, జిల్లా బిఆర్ఎస్ నేతలు ఇమ్మడి పురుషోత్తం, ఇమ్మడి పుష్పలత, కౌన్సిలర్లు జంగమ్మ 17వ వార్డు కోట్ల నరసింహులు యాదవ్ 34 వార్డు, పద్మశాంతయ్య యాదవ్ 28వ వార్డు, మరియు 28వ వార్డు 17వ వార్డు 34వ వార్డుల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, మున్సిఫల్ చైర్మెన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేశ్, సురేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, సి.జె.బెనహర్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కనుల పండువగా అడివేశ్వర స్వామి రథోత్సవం

### – రథోత్సవంలో పాల్గొన్న వేలాది భక్తులు
### – కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

**రాజోలి, మార్చి 11, (ప్రజాజ్యోతి) :**
కనుల పండువగా శ్రీ భ్రమరాంబ అడివేశ్వరస్వామి రథోత్సవ కార్యక్రమం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారి రథాన్ని



అలంకరించి కన్నుల పండుగా రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అడివేశ్వర స్వామి రథాన్ని తరతరలుగా వస్తున్న సంప్రదాయానికి స్వాగతం పలుకుతూ దేవస్థానం వారు రథోత్సవాన్ని రమణీయంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు రథంలో హెూమం నిర్వహించి, రథం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణలు చేశారు. ఈ సంబరంలో రథోత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్కృతిక ప్రదర్శనలు పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. యువతి యువకుల డప్పు వాయుదల ప్రదర్శన, జానపద కళాబృందాలు, బాణా సంచా పేల్చుతు రథోత్సవంలో సందడి చేశారు. మరోవైపు చిన్నారుల ఆట సామగ్రి దుకాణాలు, రంగు రంగుల బేలునులు, చేరుకు పాల దుకాణాలు, స్వీట్లు దుకాణాలు, రంగులరాట్నాలు దుకాణాలతో సందడి నేలకోంది. ఈ రథోత్సవ కార్యకమానికి



ఎస్ఐ జగదీశ్వర్ సిబ్బంది బందోబస్తు ఏర్పాట్లు చేసారు. విద్యుత్తు శాఖ అధికారులు వేంట ఉండి ఏప్పటికప్పుడు విద్యుత్తు తీగలను తొలగించి, ఆ సంబరాన్ని ముందుకు తిసుకేల్లేందుకు సహకరించారు.

**కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**
రాజోలి మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంభ అడివేశ్వర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా హాజరైన అనంతరం కబడ్డీ పోటీలల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

# మైనర్లు వాహనాలు నడప వద్దు

### నడిపి పట్టుపడితే యజమానిపై చర్యలు
### మల్కాజిగిరి ట్రాఫిక్ సిఐ శివశంకర్ గౌడ్

**మౌలాలి, మార్చి 11, (ప్రజాజ్యోతి):**
మైనర్లకు వాహనాలు ఇవ్వ వద్దని, మైనర్లు వాహనాలు నడప వద్దని మల్కాజిగిరి ట్రాఫిక్ సిఐ శివశంకర్ గౌడ్ సూచించారు. ఒక వేళ మైనర్లు వాహనాలు నడిపి తమకు పట్టు పడితే వారితో పాటు వాహన యజమాని పై కూడా చర్యలు తీసుకుం టామని ఆయన హెచ్చరిం చారు. సోమవారం మౌలాలి లోని సెంట్ జ్యూడ్స్ హైస్కూల్ లో ట్రాఫిక్, రోడ్డు భద్రత అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆయన మాట్లా డుతూ ..నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు.
ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులందరికీ అవగా హన అవశ్యమన్నారు. నిర్ణీత వయసు వచ్చాక, లైసెన్సు పొందిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలని ఆయన సూచించారు. మైనర్లు వాహనాలు ఇష్టం వచ్చి నట్లు వేగంగా నడిపితే వారి ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదమని తెలి పారు. ముఖ్యంగా ట్రిపుల్ రైడింగ్, మొబైల్ డ్రైవింగ్, ఆపోజిట్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ తదితర ట్రాఫిక్ ఉల్లంఘనల గురించి, వాటివల్ల కలగ బోయే దుష్ఫలితాలను ఆయన విద్యార్థులకు చక్కగా వివరించారు. రోడ్డుపైన నడిచేటప్పుడు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు, జీబ్రా క్రాసింగ్ లైన్స్, ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి చెప్పా రు. విద్యార్థులు స్కూల్ బస్సు ఎక్కేటప్పుడు, దిగే టప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.
బస్సు పూర్తి ఆగిన తర్వా తనే ఎక్కడం,దిగడం వంటివి చేయాలని, బస్సులో ప్రయాణించే టప్పుడు చేతులు, తల కిటికీ అద్దాల బయట పెట్ట వద్దన్నారు.బస్సు ముందు నుండి కానీ, వెనక నుండి కానీ రోడ్డు దాటేటపుడు దూరంగా వెళ్లి దాటాలని, టర్నింగ్ చేస్తున్న సమ యంలో ఎవ్వరూ బస్సు వెనుక ఉండరాదని ఆయ న సూచించారు. మొబైల్ ఫోన్లకి స్క్రీన్ గార్డు, పౌచ్ లు వాడే వాహన దారులు తలకు హెల్మెట్ ధరించక పోవడం ఎంత తప్పో తెలియజేశారు. ఫోర్ వీలర్ నడిపేవారు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకో వాలని సూచించారు. మానవుల తలను కోడి గుడ్డు, పుచ్చకాయలతో పోల్చి అవి రోడ్డుపై పెడితే ఎలా పగిలి పోతాయి...? అలానే రోడ్డు ప్రమాదానికి గురైతే, తలకు గాయమై విలువైన ప్రాణాలు కోల్పో వడం జరుగుతుందని పిల్లలకు వివరించారు. వినాయకుడి 'తల' తెగి పోతే ఆ పరమేశ్వరుడు మరో తలను ప్రసాదిం చాడు కానీ, నియమ నిబంధనలు పాటించ కుం డా, అజాగ్రత్తగా ఉంటే మానవులైన మన తల పగిలితే ఎవ్వరూ మరో తలను ప్రసాదించరని చెప్పారు. జీవితం అర్థాం తరంగా ముగిసి పోవా ల్సిందేనని హెచ్చరించా రు. మొబైల్ డ్రైవింగ్ చేసే వారి ఫోన్ కాల్ యమ




ధర్మరాజుకు కనెక్ట్ అవు తుందని, హెల్మెట్ లేకుం డా వాహనాలు నడిపే వారి కోసం యమ భటు లు ఎదురు చూస్తూ ఉంటారని సరదాగా వ్యాఖ్యానించారు. విద్యార్థులే కాక తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు,బంధువులు, అందరికీ ఈ జాగ్రత్తలు తెలపాలని సీఐ శివ శంకర్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్ జ్యూడ్స్ హై స్కూల్ కర స్పాండెంట్ చింతా హరి నాధ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఎం.చంద్రకళ, ఏఎస్ఐ రమేష్ కుమార్, కానిస్టేబుల్స్ రాజేష్, రంజిత్, కిరణ్, పాఠశాల ఉపా ధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపిన పవన్ కుమార్

**మహబూబ్ నగర్ మార్చి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లా కేంద్రం లోని సత్యమన్న కాలనీ కి చెందిన పవన్ కుమార్ కిడ్నీ సంబంధిత సమస్య తో బాధ పడుతుండగా చికిత్స నిమిత్తం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ 3 నెలల క్రితం 150000 ఎల్.ఓ.సీ అందించారు. కిడ్నీ శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్యం కుదట పడటం తో సోమవారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను కలిసి పవన్ కుమార్ కృతజ్ఞత తెలిపారు. పేద కుటుంబానికి చెందిన తనకి శ్రీనివాస్ గౌడ్ సర్ అందించిన సహాయం తోనే తిరిగి అరోగ్యవంతుడిని ఐనట్టు పవన్ కుమార్ పేర్కొన్నారు. అనారోగ్య సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో కుటుంబ పరిస్థితి వివరాయించిన వెంటనే శ్రీనివాస్ గౌడ్ స్పంచింది నిమ్స్ వైద్యులతో మాట్లాడటం తో పాటు వైద్యానికి అవసరమైన ఎల్వోసీ అందించినట్టు తెలిపారు.

## బస్సు రాకడ కొరకు ఎదురుచూస్తున్న దుర్గం చెరువు గ్రామస్తులు



**మోమిన్ పేట్ ఫిబ్రవరి 11. (ప్రజా జ్యోతి)** గ్రామస్తులుతెలంగాణ ఆర్టీసీ డిపో మేనేజర్ దుర్గం చెరువు గ్రామస్తుల విజ్ఞప్తి గ్రామస్తులు కోరుతున్నారు సదాశివపేట్ రూట్ నుండి ఉదయాన్నే ఫస్ట్ బస్సు దుర్గం చెరువు గ్రామానికి 5:30 నిమిషాలకు దుర్గం చెరువు గ్రామానికి వచ్చి పోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. సమయంలో సదాస్పెట్ వికారాబాద్ వెళ్లే ప్రజలు. ఈ బస్సు 5:30 మా ఊరికి ఈ సమయంన అందుబాటులో ఉంటే దుర్గం చెరువు నుండి వికారాబాద్ . సదాశివపేట్ వెళ్లే ప్రజలకు అనుకూలంగా ఉంటదని దుర్గం చెరువు గ్రామస్తులు చెప్పడం జరిగింది దుర్గం చెరువు గ్రామం నుండి. హైదరాబాద్ పూల వచ్చిందావ్యపారం నిమిత్తం బయలుదేరుతారని చెప్పడం జరిగింది ఆ సమయానికి మా గ్రామానికి. బస్ పంపితే ఏతోమేలు కలుగుతాయని చెప్పడం జరిగింది దయచేసి మా ఊరికి బస్సు పంపాలని మేనేజర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది.

## సుప్రీం కోర్టు ఆదేశాలు వెంటనే అమలు చెయ్యాలి..!

– ఎస్‌బిఐఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెంటనే బహిర్గతం చెయ్యాలి

– సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వెంకటయ్య డిమాండ్





**పరిగి, మార్చి 11 : (ప్రజా జ్యోతి)** ఎలక్టోరల్(ఎన్నికల )బాండ్లను రద్దు చేస్తూ, వెంటనే ఎన్నికల బాండ్ల పూర్తి వివరాలు సుప్రీంకోర్టుకు అలాగే ఎన్నికల కమిషన్ కు మార్చి -13 వరకు సమర్పించాలని సుప్రీం కోర్టు ఎస్.బి.ఐ. ను ఆదేశించిన బీజేపీ వత్తిడితో ఇప్పటి వరకు సుప్రీం కోర్టు కు సమర్పించక పోవడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పరిగి గంజి రోడ్డులోని ఎస్.బి.ఐ. మెయిన్ బ్రాంచ్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ.. ఎలాక్టోరల్ బాండ్ల పథకాని 2018 ఏప్రిల్ -18న బిజెపి ప్రభుత్వం తీసుచ్చిందన్నారు. ఈ పథకం ప్రకారం ఒక వ్యక్తి లేదా ఒక పెట్టుబడిదారుడు లేదా సంస్థ ఎవరైనా ఒక రాజకీయ పార్టీ కి విరాళం ఇవ్వాలంటే నేరుగా ఎస్.బి.ఐ బ్యాంకు కు వెళ్లి పలానా పార్టీ పేరుపై ఎలక్టోరల్ బాండ్ల పేరుతో ఇంత డబ్బులు విరాళంగా ఇస్తున్నాని ఎస్.బి.ఐ బ్యాంకు లో జమాచెయ్యాలి. ఎస్.బి.ఐ బ్యాంకులో జమ చేసి తరువాత గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా అ రాజకీయ పార్టీకి ఎస్.బి.ఐ ఖాతా ద్వారా ఇన్ని డబ్బులు వచ్చాయని ఆ రాజకీయ పార్టీ కి బదిలీ చేస్తారు. రాజకీయ పార్టీ విరాళాలు ఇచ్చే వ్యక్తులకు పన్ను మినహాయింపు ఉంటుంది. ఒక రైతు, లేదా మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వ్యక్తులు ఎవరైనా డబ్బులు తీసుకుపోయి బ్యాంకులో జమ చేయాలనుకుంటే ఈ డబ్బు ఎక్కడిది ఆధార్ కార్డు ఉందా పాన్ కార్డు ఉందా అనేక ఇబ్బందులు పెట్టినా ఎస్ బి ఐ బ్యాంకులు, రాజకీయ పార్టీలకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఇచ్చిన కనీసం ఎలాంటి వివరాలు ఇవ్వకపోవడం గమనార్హం అని అన్నారు. బిజెపి పార్టీ 2018 నుండి ఇప్పటి వరకు ఎన్నికల విరాళాలు 6566 కోట్లు, కాంగ్రెస్ కు 1123కోట్ల, బిఆర్ఎస్ కు 913 కోట్లు, వైసిపి కి 382కోట్లు, టీడీపీ 142 కోట్లు ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో విరాళాలు తీసుకున్నారని, ఇప్పటివరకు ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో విరాళం తీసుకొని పార్టీ సిపిఎం అని గర్వంగా చెప్తున్నామని అన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ఏ పార్టీకి ఏ వ్యక్తి ఎన్ని డబ్బులు విరాళము ఇచ్చిందో ఎస్.బి.ఐ బ్యాంకుకు కోరగా ఇట్టి సమాచారం ఆర్టిఐ కిందికి రాదు అని ఆర్.టి.ఐ చట్టాన్ని ధిక్కరించారు. సిపిఎం ఇతర కొన్ని స్వచ్ఛంద సంస్థల 2018లో ఎలక్ట్రోరల్ బాండ్ల పథకం పై సుప్రీంకోర్టు పిటిషన్ దాఖలు చేయడం వల్ల విచారణ జరిపి ఇది రాజ్యాంగ విరుద్ధమని 2024 ఫిబ్రవరి 15న సుప్రీంకోర్టు ప్రకటించడం జరిగిందని అన్నారు. ఎస్.బి.ఐ సంస్థ వెంటనే స్పందించి 2018 ఏప్రిల్ నుండి ఇప్పటివరకు ఎవరెవరు ఎన్ని డబ్బులు ఏయే రాజకీయ పార్టీలకు ఎంత అందజేశారో ఎలక్ట్రోరల్ బాండ్ల పూర్తి వివరాలు సుప్రీంకోర్టుకు, ఎలక్షన్ కమిషన్ కు అందజేసి బహిర్గతం చేయాలని ఆదేశించిన నేటివరకు మోడీ ఒత్తిడితో అట్టి వివరాలు ప్రకటించకగా పోగా 2024 జులై 11 వరకు గడువు ఇవ్వాలని మరో పిల్ యసుప్రీంకోర్టుకు దాఖలు చేయడం 2024 పార్లమెంట్ ఎన్నికలను కూడా ఇలాంటి అవినీతి డబ్బుతో పూర్తయ్యే వరకు కాలం వెలదీయాలనేది, మోడీ ఒత్తిడి వలన ఎస్.బి.ఐ సంస్థ ఇలాంటి డొంక పని చేస్తుందన్నారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు పరుస్తూ ఎస్.బి.ఐ సంస్థ దేశవ్యాప్తంగా 2018 నుంచి ఇప్పటివరకు ఎవరెవరు ఏ రాజకీయ పార్టీలతో ఇచ్చిన విరాళాలు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కొందరు రాజకీయ పార్టీలతోనే ముందుగానే లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొన్నాయని అన్నారు. పార్టీకి ఇంత విరాళం ఇస్తే ఎదో కాంట్రాక్టు ఇవ్వాలని ఒప్పందంతో ఈ ఎలక్ట్రోరల్ బాండ్ పేరుతో రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చి ప్రజాస్వామ్య , ప్రజల ఆస్తులను కొందరికి కట్టబెట్టే విధంగా ఈ పథకము రాజ్యాంగ విరుద్ధంగా పనిచేస్తుందన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలు బయట పెడితే ఎవరు, ఎన్ని ఏ రాజకీయ పార్టీకి విరాళం ఇచ్చి ఏ లబ్ధి పొందారో ప్రజలకు తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండీ హబీబ్, సత్యయ్య, యాదగిరి, రఘురామ్, చెన్నారెడ్డి, కృష్ణ, రాంరెడ్డి, అమీర్, ఎల్హెపిఎస్ గోవింద్ నాయక్ పాల్గొన్నారు.

## సామాజిక సేవాలో అందరూ భాగస్వాములవ్వాలి

– ముస్లిం వెల్ఫేర్ సేవలు అభినందనీయం – జడ్పి చైర్ పర్సన్న పట్నం సునీతారెడ్డి

– తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి




**తాండూరు మార్చ్ 11 ప్రజా జ్యోతి :-** సామాజిక సేవా దృక్పథంతో ప్రతి ఒక్కరిలో ఉండాలని వికారాబాద్ జడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీతారెడ్డి సూచించారు . సోమవారం రోజు తాండూరు పట్టణంలోని వైట్ ప్యాలెస్ నందు జిల్లా ముస్లిం వెల్ఫేర్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టు మిషన్లను తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూర్ లో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మ-ుజీబ్ పటేల్ చేస్తున్న సేవా కార్యక్రమాలతో ఎంతోమంది పేద మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. పేదలకు ఆర్థిక చేయుత నిచ్చే విధంగా సేవాకార్యక్రమలు చేయడం ఆదర్శనీయమన్నారు. మరో వైపు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బాధ్యతాయుతంగా, పేదరిక నిర్మూలన దిశగా ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని చెప్పారు . సీఎం రేవంత్ రెడ్డి మహిళాల పక్షపాతిగా మహిళల పేర్లమీద సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందని చెప్పారు. అంతేకాకుండా 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. అదేవిధంగా స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సేవాకార్యక్రమలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, విరాల దాత ముజీబ్ ఖాన్, కౌన్సిలర్లు నీరజారెడ్డి, ప్రవీణ్ గౌడ్, రవిరాజ, డాక్టర్ సంపత్ కుమార్, నాయకులు రవిగౌడ్, రావూఫ్, అబీబ్ లాల, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి11( ప్రజా జ్యోతి):** జిల్లాలో గ్రామా పంచాయతి బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. సోమ వారం ఉదయం టెలి కాన్ఫరెన్సు ద్వారా జిల్లా లో జరిగే అభివృది నిర్మాణ పనులలో గ్రామా పంచాయతి బిల్డింగ్ లేకుండ గ్రామా పంచాయతి ఉండకూడదని, నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి రోజు జరగాల్సిన పనులకు ఎన్ని మిల్లర్లు, ఎంత మంది లేబర్ ఉంటె పనులు త్వరగా పూర్తి చేయవచ్చు అనే విదంగా ముందుకెళ్ళాలని , అంచనా ల మేరకు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. మండల లో సి సి రోడ్ల నిర్మాణ పనులు ఎక్కడ కూడా ఆగ కుండ పనులు జరగాలని, ప్రతి గ్రామ పంచాయతి బిల్డింగ్స్, స్కూల్స్ కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులు ఏవైతే ముందే ప్రారంభించి పూర్తి కాని పనులను సత్వరమే పూర్తి చేసి , పూర్తి అయిన వాటికీ తప్పని సరిగా ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ ఈ నెల 15 వరకు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. జిల్లాలోసి సి రోడ్లకు మంజూరైన నిదులతో అంచనాలను రూపొందించుకొంటూ సి సి రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్బంగా మండలం వారిగా నిర్మాణ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెలి కాన్ఫరెన్సు లో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు డి ఇ లు , ఇ ఇ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## 14వ వార్డులో దోమల నివారణకు యాంటీ మస్కిటో ఫాగింగ్



**పరిగి, మార్చి 11 : (ప్రజా జ్యోతి)** పరిగి మున్సిపల్ పరిధిలోని 14 వార్డులో సోమవారం సాయంత్రం కౌన్సిలర్ మీర్ తాహెర్ అలి దగ్గరుండి దోమల నివారణ కొరకు యాంటీ మస్కిటో ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మీర్ తాహెర్ అలి మాట్లాడుతూ దోమల నివారణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగా దోమలు వృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించి అక్కడ యాంటీ మస్కిటో ఆపరేషన్ను నిర్వహించామని అన్నారు. డెంగీ మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా వివిధ ప్రాంతాల్లో ముందస్తు నివారణ చర్యలను చేపట్టామన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన పెద్దేముల్ మండల నాయకులు

– కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి





**పెద్దేముల్ మండలం (ప్రజా జ్యోతి )11మార్చ్:.** బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన పెద్దేముల్ మండల నాయకులు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని శంభు లింగం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పెద్దేముల్ మండలానికి సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డి.యల్ డి ఏ.మాజీ చైర్మన్ గాజీపూర్ నారాయణ రెడ్డి , పెద్దేముల్ డివై నర్సిములు. రుద్రారం అంజిల్ రెడ్డి,ఇందూర్ ప్రకాశ్ , తట్టెపల్లి నారాయణ్ గౌడ్,రాంచంద్రయ్య మాజీ సర్పంచ్, లక్ష్మణ్ మాజీ వైస్ ఎంపీపీ తట్టెపల్లి,కుమ్మరి విఠల్ పెద్దేముల్,ప్రకాశం మాజీ సర్పంచ్ మంబాపూర్ , శ్రీనివాస్ ఎంపిటిసి మంబాపూర్, కందనెల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి.వారితో పాటు పెద్దేముల్ గ్రామం నుండి సుమారు100 మంది బిఆర్ఎస్ పార్టీ వీడారు అలాగే మండలానికి సంబంధించిన పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు 200 మంది బిఆర్ ఎస్ పార్టీ కీ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా తాండూరు శాసనసభ్యులు బియ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ. పెద్దేముల్ మండలానికి సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ లో చేరడం శుభపరిణామం అని అన్నారు గత శాసనసభ ఎన్నికల్లో ప్రతి కార్యకర్తలు కష్టపడి పని చేయడం వల్లే తాండూర్ లో ఎమ్మెల్యే గా గెలవడం జరిగిందనారు అలాగే ఎన్నికల సమయంలో పార్టీలలో చేరికలు అనేది సహజం అనీ తెలిపారు త్వరలో ఎంపీ ఎలక్షన్ వస్తున్నందున ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేసి పెద్దేముల్ మండలం నుంచి పదివేల మెజార్టీ తీసుకురావాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ లో ఎంత మంది కలిసిన గ్రూప్ ఇజానికి తావు లేకుండా పార్టీని ముందుకు నడుపుతూ అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి ప్రధాన కార్యదర్శి పెద్దేముల్ జడ్పిటిసి ధారాసింగ్.వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉ పాధ్యక్షుడు నల్ల ఎల్లారెడ్డి. మైనార్టీ కన్వీనర్ ఎండి రియాజ్. జితేందర్ రెడ్డి.గోపాల్ రెడ్డి.గోపాల్.డాక్టర్ రమేష్.డివై నర్సింలు.మైపాల్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ లారీ, బైకు డి ఒకరు మృతి



**కొడంగల్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి న్యూస్ ::** వికారాబాద్ జిల్లా కొడంగల్ పురపాలక కేంద్రంలోని ఆర్ %౦% బి అతిథి గృహ సమీపం లో రోడ్డు ప్రమాదం జరిగిందని టిప్పర్ లారీ, బైకు ఎదురెదురుగా ఢీకొట్టడంతో బైకు నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారని ఎస్సై భరత్ రెడ్డి కథనం మేరకు బైక్ నడుపుతున్న వ్యక్తి బొంరాస్పేట్ మండలం నాజుఖాన్ పల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి వయస్సు (40) అక్కడి కక్కడే మృతి చెందాడన్నారు.మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ బోయ ఈశ్వరప్ప వయస్సు (30), పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామన్నారు. అనంతరం మృతుడిని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

## జోరందుకున్న ఉపాధి పనులు

– పేద కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తున్న ఉపాధి హామీ పథకం
– జగదేవపూర్ మండలంలో పది వేల కూలీలు
– ఆర్థిక సంవత్సరంలో పదిహేను కోట్ల పనులకు ప్రణాళికలు

**జగదేవపూర్, మార్చి 11(ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పథకం పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికంగా చేయూత నిస్తుంది. ఓ వైపు కూలీలకు చేతినిండా పని లభిస్తుండగా మరోవైపు గ్రామాలు అభివృద్ధిలో పురోగతి సాధిస్తున్నాయి. జగదేవపూర్ మండలంలో మొత్తం ఐదు వేల తొమ్మిది వందల జాబ్ కార్డులకు, పది వేల నాలుగు వందల మూడు కూలీలు ఉన్నారు. ప్రస్తుతం పదహారు వందల మంది కూలీలు మాత్రమే పని చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 రూ. 15.16 కోట్ల విలువైన పనులు చేసేందుకు అధికారులు గ్రామాల వారీగా ప్రణాళికలు రూపొందించారు. మొత్తం ఉపాధి పనులు 266 రకాలు ఉండగా ప్రజలకు అవసరమయ్యే పనులు చేపడుతున్నారు.ఉపాధి హామి పథకంలో చేపట్టేబోయే పనులకు ఇప్పటికే ప్రభుత్వం అనుమతి లభించింది. గ్రామాల్లో ఉపాధి పనులు కొనసాగుతున్నాయి.

**రోజు కూలీ రూ. 272..!**

ఆర్థిక సంవత్సరంలో గ్రామాల వారీగా పనులను గుర్తించారు. ప్రస్తుతం మండలంలో వివిధ గ్రామాల్లో ఉపాధి పనులు జోరుగా సాగుతున్నాయి. ప్రతి రోజు కూలికి రూ. 272 వేతనం లభిస్తుంది. గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ, నీటి నిల్వ భూగర్భ జలాలు పెంపొందించే పనులకు ప్రాధాన్యం ఇచ్చారు. ఇందులో నీటి కుంటలు, కందకాలు, చెరువులు కుంటల్లో పూడికతీత వంట కాల్వలు తవ్వకం, భూమి చదును పనులు, మట్టి రోడ్ల నిర్మాణం, ఇంకుడుగుంతలు , మొక్కల పెంపకం, నర్సరీల నిర్వహణ తదితర ఉపాధి పనులు చేపడుతున్నారు.

**సద్వినియోగం చేసుకోవాలి:ఏపీఓ లక్ష్మీ**

రైతులు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. గ్రామ సభలు నిర్వహించి, ఆయా గ్రామాల్లో చేపట్టబోయే పనులను గుర్తించి, ప్రణాళికలు రూపొందించాం. ప్రస్తుతం చెరువుల పూడికతీత పనులు, భూమి చదును పనులు చేపడుతున్నాం. కూలీలకు జీవనోపాధి కల్పించాలన్న లక్ష్యంతో వ్యవసాయ అనుబంధ పనులకు ప్రాధాన్యం ఇస్తున్నాం.

### శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమంలో పాల్గొన్న

## కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ

**దోమ,మార్చి 11(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో కొత్తపేట సత్యనారాయణ, ఆనంద్,వెంకటయ్య ఆహ్వానం మేరకు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమానికి హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, రాజేశ్వరమ్మ, కాంగ్రెస్ నాయకులు లింగయ్య, గోపాల్, రవికుమార్, చంద్రకాంత్ రాఘవేందర్, మొగులయ్య, నర్సింలు, నరేష్, శ్రీనివాస్, యాదయ్య, సుధాకర్, ఎల్లయ్య, కుటుంబ సభ్యులు, రాంచంద్రయ్య, అంజనేయులు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## దేశంలో మూడోసారి బిజెపి గెలుపుని ఎవరు ఆపలేరు

– బీజేపీ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ అనూహ్య రెడ్డి




**హైదరాబాద్, మార్చి 11 (ప్రజా జ్యోతి) :** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి మూడోసారి మోదీ ప్రధాని కావడం ఖాయం అని బీజేపీ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ అనూహ్య రెడ్డి అన్నారు. నూట నలభై కోట్ల భారతీయులు అందరూ నా కుటుంబ సభ్యులు అన్న మోదీ నినాదానికి మద్దతు పలుకుతూ సోమవారం వెంగళరావు నగర్ డివిజన్ లోని వెల్లంకి ఫుడ్స్ దగ్గర నేను మోదీ కుటుంభం సభ్యుడినే అనే కార్యక్రమం అనూహ్యరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మోడీకి మద్దతు తెలుపుతున్న పోస్టర్లను చేతబూని భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంగళరావు నగర్ డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ గారితో పాటు మహిళా మోర్చా కార్యకర్తలు ఈ పాల్గొని విజయవంతం చేసారు.

## మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షునిగా శ్రీధర్



**యాలాల్ మార్చ్ 11 ప్రజా జ్యోతి** మత్స్యకార సంఘ అభివృద్ధికి అనునిత్యం పాటుపడతారని నూతనంగా ఎన్నికైన జిల్లా ముదిరాజ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు పినమని శ్రీధర్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా ముదిరాజ్ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉ ంచి విజయాన్ని అందించిన మత్స్యకార సంఘా ప్రతి సభ్యునికి తాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మత్స్యకార సంఘం అభివృద్ధికి అనునిత్యం పాటుపడుతూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి మత్స్యకార సంఘం వృద్ధికి తోడ్పడతానన్నారు. సమాజంలో ముదిరాజ్ కులస్తులు ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బలోపేతం అయ్యే దిశగా, పక్కా ప్రణాళికతో జిల్లా మత్స్యకార సంఘం అభివృద్ధికి పాటుపడుతూ ముందుకు సాగుతున్నారు. అనంతరం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, శ్రీధర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# టీఎస్ సీఎస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

– శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్, మార్చి 11 (ప్రజా జ్యోతి) : తలసేమియా సికిల్ సెల్ సొసైటీ(టీఎస్ సీఎస్) సోమవారం హైదరాబాద్‌లోని గుడిమల్కాపూర్‌లోని కింగ్స్ ప్యాలెస్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. రక్తదాన శిబిరాన్ని అక్బరుద్దీన్ ఒవైసీ, చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యేతో పాటు పలువురు సందర్శించారు. అబు ఐమల్, టీఎస్ సీఎస్ అంకితమైన సిబ్బంది విరామం శిబిరంలో పాల్గొన్నారు. ఇక్కడ సేకరించిన రక్త యూనిట్లు తలసేమియా రోగుల కోసం, ప్రతి 15 రోజులకు రక్తం అవసరమయ్యే రక్తం మరియు క్యాన్సర్ రోగులకు కూడా అందించబడుతుంది. టీఎస్ సీఎస్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ అక్బరుద్దీన్ ఒవైసీ, ఇతర అతిథులకు, తెలంగాణలో తలసేమియా పరిస్థితి గురించి, తలసేమియా రోగులకు రక్తం ఎక్కించడానికి రక్తదాతలు ముందుకు రావాల్సిన అవసరం గురించి వివరించారు. రత్నావళి కొత్తపల్లి, టీఎస్ సీఎస్ వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ సుమన్ జైన్, సీఈఓ ఎం.ఏ.అలీమ్ బేగ్, టీఎస్ సీఎస్ జాయింట్ సెక్రెటరీ కూడా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిబిరంలో 1050 బ్లడ్ యూనిట్లు సేకరించారు. సేకరించిన రక్తం నిర్ణీత వ్యవధిలో రక్తమార్పిడి అవసరమైన రోగులకు ఉపయోగించ బడుతుందన్నారు. తలసేమియా మేజర్ పిల్లలు పుట్టకుండా సహాయం చేయడానికి ప్రతి గర్భిణీ స్త్రీకి తప్పనిసరి ప్రసవానంతర పరీక్ష–హెచ్ బీఏ–2 కోసం జీవో విడుదల చేయడంలో సహాయం చేయాలని టీఎస్ సీఎస్ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసింది.

# శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలి

– పట్నం సునీత మహేందర్ రెడ్డి

– వి జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



శేరిలింగంపల్లి,మార్చ్11(ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,ప్రతి కార్యకర్త ఒక్క సైనికుడిలాగా పని చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలని వికారాబాద్ జిల్లా పరిషద్ చైర్మన్,కాంగ్రెస్ నాయకులు పట్నం సునీత రెడ్డి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ డివిజన్ ప్రేమ నగర్ బస్తీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నాయకులు మహిపాల్ యాదవ ఇతర నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి, వీరేందర్ గౌడ్, ఇలియస్ షరీఫ్, మనెపల్లి సాంబశివరావు, సాజిద్, మునఫ్ ఖాన్, రషీద్, నజీర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై గాంధీ నగర్‌లో

# పాదయాత్ర చేపట్టిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్‌పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి) : ఎల్లమ్మబండ పరిధిలోని గాంధీ నగర్ లో డ్రైనేజీ, రోడ్డు మొదలగు సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకునిరాగా సోమవారం కార్పొరేటర్ గాంధీ నగర్ లో పర్యటించి సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ఇప్పటికే డ్రైనేజీ లైన్ సాంక్షన్ అయ్యిందని కాబట్టి ఇంకో రెండు లేదా మూడు రోజులలో నిర్మాణ పనులు మొదలుపెడతారని అన్నారు. అలాగే సీసీ రోడ్లు కూడా త్వరలో నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వారు మా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. విద్యుత్ వైర్ల సమస్య మరియు కాలనీలో కొన్ని చోట్ల విద్యుత్ దీపాలు వెలగడం లేదని కాలనీ వారు కార్పొరేటర్ తో తెలుపగా వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, గాంధీ నగర్ ప్రెసిడెంట్ ప్రభాకర్, సదానంద్ గౌడ్, మల్లేష్, మహేష్, మధుబెల్లి, రమాదేవి, ప్రకాష్, శంకర్, కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

– పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్



చేవెళ్ల మార్చి 11(ప్రజా జ్యోతి): విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ శ్రీ చైతన్య నారాయణ సంస్థలపై చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కాణపురం రాజేష్ డిమాండ్ చేశారు.సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో చేవెళ్ల పి డిఎస్ యు డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు ) ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ... నారాయణ,శ్రీ చైతన్య లాంటి కార్పొరేట్ విద్యా సంస్థలు మరియు ప్రైవేట్ విద్యా సంస్థలు వివిధ రకాల ఫీజుల పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్టు అనేక సందర్భాల్లో ఆరోపణలు వచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం నిద్ర మత్తులో ఉండి, కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తూ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్న నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, షూలు యూనిఫాంలో అమ్ముతున్న కార్పొరేట్ విద్యా సంస్థలపైన చర్యలు తీసుకోవడం లేదు శ్రీ చైతన్య, నారాయణ లాంటి విద్యా సంస్థలలో విద్యార్థులను అడ్మిషన్ పొందేటప్పుడు చెప్పిన ఫీజు వేరు ప్రస్తుతం పరీక్షల సమయంలో వసూలు చేస్తున్న ఫీజులు వేరు, మీరు అడ్మిషన్ అయ్యే ముందు వేరే ప్రిన్సిపాల్ ఉండే అతను ఇప్పుడు లేదు అది మాకు సంబంధం లేదు ఇప్పుడు ఈ ఫీజు కచ్చితంగా కట్టాలి అని విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవాలని. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు ) గా డిమాండ్ చేస్తునమని అన్నారు. అనంతరం రిటైర్డ్ ప్రిన్సిపల్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కెప్టెన్ ఎన్ అంజన్ గౌడ్ చేతుల మీదుగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు ) క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు డివిజన్ అధ్యక్షుడు కొజ్జంకి జైపాల్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు మల్లెపల్లి సురేష్, సహాయ కార్యదర్శి న్యాలట అశోక్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి కొండన్నగూడ ఎంపీటీసీ పాత్లావత్ లక్ష్మి

– ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిక




కొత్తూరు మార్చి 11 (ప్రజా జ్యోతి) ఫరూక్ నగర్ మండలం కొండన్నగూడ గ్రామ ఎంపీటీసీ పాత్లావత్ లక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఆమె కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. గతంలో ఆమె కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీగా గెలుపొందారు. అయితే రాజకీయ సమీకరణలో భాగంగా ఆమె గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. లక్ష్మి ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు.

# ఆడపడుచులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

– ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు

– 266 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



కూకట్ పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఆడపడుచులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి మండలానికి సంబంధించి 266 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ సోమవారం కూకట్ పల్లి ఎంఆర్ఓ కార్యాలయం నందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేదల ఆడబిడ్డ పెళ్ళికి దేశంలో ఎక్కడా ప్రవేశపెట్టనటువంటి పథకాన్ని మానవతా దృక్పథంతో గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని ఇప్పటికే నియోజకవర్గంలో 18 వేల మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసామని తెలిపారు. అదేవిధంగా చెక్కులు అందించే సమయంలో వారికి భోజన సదుపాయం కల్పించి ప్రతి ఆడబిడ్డని గౌరవించి చెక్కులు అందించారు. నేడు ప్రభుత్వ సూచన మేరకు ఎమ్మార్వో కార్యాలయం నందు నిర్వహించాల్సి వచ్చిందని, మంచి పని చేసినప్పుడు ఎవరినైనా అభినందించాల్సిన అవసరం ఉంటుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రూ. 1లక్ష 116 తో సహా తులం బంగారం కూడా అందిస్తే సంతోషిస్తామని అన్నారు. అలాగే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ తామెప్పుడూ ప్రజల పక్షాన్నే ఉంటామని ప్రజల కోసం మంచి చేసే ఏ ప్రభుత్వాన్ని అయినా సమర్థిస్తామని, సంక్షేమమే ధ్యేయం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, సబీయా గౌసుద్దీన్, పగుడాల శిరీష బాబురావు, ఎమ్మార్వో స్వామి, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాన్ని పరిశీలించిన కార్పొరేటర్ ఆవుల



**బాలానగర్, మార్చి 11 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండ రాజునగర్ లోగల ప్రాథమిక పాఠశాల పాత భవనం శిథిలావస్థ లో ఉన్నందున అదేస్థలంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి చొరవతో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ వారి సహకారంతో సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వార సరికొత్త హంగులతో రెండంతస్తుల నూతన ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్న నేపథ్యంలో సోమవారం బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సైట్ ఇంజనీర్ వంశీ తో కలిసి జరుగుతున్న భవన నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, స్వామీ గౌడ్ స్థానికులు చిల్కా సాగర్, ఒద్దెయ్యా, చంద్రయ్య, బాలరాజ్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎల్ఓసి ద్వారా ఆర్థిక సహకారం

– సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు



**కూకట్ పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూరు మండలం, పాలడుగు గ్రామానికి చెందిన మేడి ఉషయ్య (70) జీవనోపాధి కోసం కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు వచ్చి కూకట్ పల్లి నియోజక వర్గం లోని బాలాజీ నగర్ లో నివసిస్తున్నారు. ఆయనకు రక్తనాళాలు సరిగా పనిచేయక పోవడం వలన వారి కుమారుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు ను సోమవారం ఆయన కార్యాలయం లో కలిసి వారి తండ్రి పరిస్థితిని వివరించగా అందుకు జివిఆర్ స్పందించి వారిని నిమ్స్ ఆసుపత్రికి వెళ్ళమని చెప్పి అక్కడ డాక్టర్ తో మాట్లాడి వారికి రక్తనాళాలకు సంబందినన(స్టంట్) ఆపరేషన్ నిమిత్తం ఎల్ ఓ సి ధరకాస్తు చేపించారు. కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్ సహకారంతో వారికి రూ.1 60 000 రూపాయలు మంజూరు అయినవి. ఆ లెటర్ ని ఊషయ్య కుమారుడు నర్సింహ జి.వి.ఆర్ కార్యాలయానికి వచ్చి బండి రమేష్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి, తూము వేణు, సంజీవ, మేకల మైకేల్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు 21శాతం పీఆర్సీని, 4శాతం డీఏను ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

## హర్షం వ్యక్తం చేసిన ఆర్టీసీ కార్మికులు

– తెలంగాణ రాష్ట్ర కార్మికుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ఆశయం

– మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**బాలానగర్, మార్చి 11 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల శ్రేయస్సు ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి యువన్ రెడ్డి పనిచేస్తున్నారని ఎడ్లకు ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు 21శాతం పీఆర్సీని, 4శాతం డీఏ ను ప్రకటించడంతో ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ కూకట్ పల్లి ఆర్టీసీ డిపో వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్టీసీ కార్మికులు, కాంగ్రెస్ నాయకులు మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ అభ్యర్థి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అలా అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, మహిళ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం



**యాచారం, మార్చి 11 (ప్రజాజ్యోతి):** మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. సమావేశంలో ముఖ్యంగా వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ సూచించారు. పబ్లిక్ పరీక్షల వేళ విద్యార్థులకు బస్సుల సమస్యల తలెత్తకుండా అవసరమైన బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. గ్రామాల్లో కోతుల బెడద పెరిగిపోయిందని కోతుల బెడదను నియంత్రించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలను సమన్వయం చేసుకొని గ్రామాల్లో ఏ సమస్యలు తలెత్తకుండా సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. సమావేశంలో జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ, ఎంపీటీసీలు, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీవో ఉమారాణి, డిప్యూటీ తహసిల్దార్ సాగర్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై చర్యలు సామాన్యులకేనా..?

– ప్రజా ప్రతినిధులకు వర్తించదా..?

– బాలానగర్ కార్పొరేటర్ అక్రమ నిర్మాణంపై మా అలుపెరుగని పోరాటం ఆగదు

– ప్రజావాణిలో అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందించిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**బాలానగర్, మార్చి 11 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు అడ్డు అదుపు లేకుండా జరుగుతున్నాయని పలుమార్లు జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదుల రూపంలో ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఏ బ్లాక్ మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సోమవారం జిహెచ్ఎంసి కార్యాలయంలోని ప్రజావాణిలో జోనల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ బాలానగర్ కార్పొరేటర్ అక్రమ నిర్మాణంపై గత నెల 12 న మూసాపేట్ జిహెచ్ఎంసి జెడ్ సి ఆఫీసులో ప్రజావాణిలో ఫిర్యాదు ఇచ్చామని, దీనిపై అదే నెల 16న జోనల్ కమిషనర్ ను కలిసి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. స్పందించిన జోనల్ కమిషనర్ కార్పొరేటర్ అక్రమ నిర్మాణం యొక్క ఫొటోస్ కూడా నేరుగా ఇచ్చామని అన్నారు. కానీ ఇప్పటివరకు అక్రమ నిర్మాణం పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు అని అన్నారు. పలుమార్లు అధికారులకు కలిసి విన్నవించిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని అన్నారు. చట్టాలు సామాన్యులకేనా..!?అని స్థానిక ప్రజలు తీవ్ర స్థాయిలో అసహనానికి గురవుతున్నారు. దీనిపై మరొకమారు ప్రజావాణిలో జోనల్ కమిషనర్ కు పిర్యాదు చేసి, సకాలంలో చర్యలు తీసుకోకపోతే ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ కుక్కల రాజు ముదిరాజ్, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ సెక్యూరిటీ కార్మికులకు న్యాయం చేసిన బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కూకట్ పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి) :** పటాన్ చెరువు నియోజకవర్గంలోని తెల్లాపూర్ పరిధిలోని గ్రూప్ వన్ సెక్యూరిటీ కాంటాక్ట్ వద్ద ముగ్గురు సెక్యూరిటీ కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. మంజూర్ రాయ్, భగీరత్ శ, మహబూబ్ అలీమ్, అనే ముగ్గురు సెక్యూరిటీ కార్మికలుగ గత కొన్ని సంవత్సరాలుగా పని చేసేవారు. ఆ ముగ్గురు సెక్యూరిటీ కార్మికులు కొన్ని అనువార్య కారణాలవల్ల డ్యూటీ మానేశారు. సెక్యూరిటీ వాళ్లకు రావలసిన గత సంవత్సరం క్రితం డిసెంబర్ నెల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా గ్రూప్ వన్ సెక్యూరిటీ కాంటాక్ట్, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి సెక్యూరిటీ కార్మికులను బెదిరించి పంపించేవాడు ముగ్గురు సెక్యూరిటీ కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని కార్యాలయం వద్దకు వెళ్లి గ్రూప్ వన్ సెక్యూరిటీ కార్మికులకి జరిగిన అన్యాయం గురించి వివరించారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన గ్రూప్ వన్ సెక్యూరిటీ కాంటాక్ట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ కార్మికులకు ముగ్గురికి కలిపి ఒక్కొక్కరికి ఒక్క నెల వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, ముగ్గురు సెక్యూరిటీ కార్మికులకు వేతనాన్ని ఇప్పించారు. సెక్యూరిటీ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

– టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డాక్టర్ పి జగన్నాథ్

– స్థానిక కెజిబివి పాఠశాలలో మహిళా దినోత్సవ సదస్సు



**యాచారం, మార్చి 10 (ప్రజాజ్యోతి)బీ** టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కెజిబివి పాఠశాలలో మహిళా దినోత్సవ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి డాక్టర్ పి. జగన్నాథ్ మాట్లాడుతూ.. సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని లింగ వివక్షలేని అసమానతలు లేని సమాజ స్థాపనకు ప్రభుత్వం నిరంతర చర్యలు చేపట్టాలని అందుకోసం అభ్యుదయ శక్తుల పోరాటాలు కొనసాగుతూనే ఉండాలని మహిళల పట్ల జరుగుతున్న వివక్షతను తిప్పికొట్టాలని అన్నారు. అనంతరం మండల అధ్యక్షులు సల్వాల నర్సింహ మాట్లాడుతూ నేటి బాలికలే రేపటి మహిళలని కెజిబివిలో విద్యనభ్యసించే బాలికలు అత్యున్నతమైన ప్రతిభను కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. చట్టసభల్లో మహిళలు రిజర్వేషన్ సాధించడంతో పాటు మహిళా సాధికారత ముఖ్యమైన అంశమని స్వేచ్ఛ, సమానత్వ సాధనకు ఈ మహిళా దినోత్సవాలు ఉత్ప్రేరకాలు కావాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా కౌన్సిలర్ మోతీలాల్, మండల ఉపాధ్యక్షులు ధన్ రాజ్, మహిళా సభ్యులు అలివేలు, సరిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని గెలిపించి సీఎంకు గిఫ్టుగా ఇద్దాం

– దేశంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ దోపిడి పాలనతో ప్రజలు విసిగిపోయారు

– చేవెళ్ల పార్లమెంట్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

– చెవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో

జిల్లా జడ్పీ చైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వెల్లడి





**చేవెళ్ల మార్చి 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి గిఫ్టుగా ఇద్దామని జడ్పీ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు.చేవెళ్ల మండల కేంద్రంలో కెజిఆర్ గార్డెన్ లో చేవెళ్ల నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని చేవెళ్ల ఇంచార్జి పామేన భీం భరత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, వికారాబాద్ జిల్లా చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంటు స్థానానికి ఇన్చార్జిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి పార్లమెంట్ స్థానాన్ని గెలిపించి గిఫ్ట్ గా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అరు గ్యారంటీ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న సమయంలో ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. కార్యకర్తలు అంతా ఐక్యమత్యంతో పని చేయాలన్నారు.ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి 20 కోట్లు మంజూరు చేశారన్నారు. చేవెళ్లలో బిజెపికి స్థానం లేదని బిజెపి అసత్య ప్రచారాలను కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు.చేవెళ్ల గడ్డకు వైఎస్ నుంచి రేవంత్ రెడ్డి వరకు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల ప్రాంతం సెంటిమెంట్ గా ఉందన్నారు.పదేళ్లు బిజెపి పార్టీ అధికారంలో ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించింది అన్నారు. దేశంలో బిజెపి చేసిన అభివృద్ధి ఏమి లేదు మతం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు అడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ నిరంకుశ పాలన చేసిందని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు. లక్షల కోట్ల రూపాయలను కార్పొరేట్ సంస్థలకు ధరదతం చేసింది అన్నారు. దేశంలో రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ప్రజలు ఎప్పుడు సిద్ధంగా ఉన్నారని అన్నారు.బీజాపూర్ జాతీయ రహదారి రోడ్ విస్తరణ పనులు తొందరలోనే ప్రారంభిస్తామన్నారు.గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు వేసి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. నియోజకవర్గం నుంచి 3,500 ఇండ్లు మంజూరు అయినయన్నారు. నిరుద్యోగులు రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పేట్ మండల వైస్ ఎంపీపీ బందయ్య గౌడ్ తన అనుచరులతో జడ్పీ చైర్ పర్సన్ పరిగి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్, డిసిసి మాజీ అధ్యక్షుడు వెంకట్ స్వామి, పిసిసి ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి సురేందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్,సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మధుసూదన్ గుప్తా, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అశ్విని, వెంకటయ్య తమ్మిలి మానయ్య, పడాల ప్రభాకర్, అత్తిలి రవీందర్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసారం గ్రామ బూత్ కమిటీ ఎన్నిక

– గ్రామ బూత్ అధ్యక్షునిగా కళ్ళెంల మహేందర్



**చేవెళ్ల మార్చి 11(ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు చీర శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల పరిధిలోని కేసారం గ్రామ బూత్ కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కళ్ళెంల మహేందర్, కార్యదర్శులు సంజీవరెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగరాజు గౌడ్ లను ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. దేశంలో మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామంలో ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి గెలుపు ఎవరు ఆపలేరు అన్నారు. ఈ కార్యక్రమంలో కేసరంగ గ్రామ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా మీ సేవ కేంద్రాలు పని చేయాలి

– తహసిల్దార్ అయ్యప్ప

– ధరణి మీసేవ కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్



**యాచారం, మార్చి 11 (ప్రజాజ్యోతి):** ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న సేవల కోసం మీసేవ కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని తహసిల్దార్ అయ్యప్ప పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలోని ధరణి మీసేవ కేంద్రాన్ని తహసిల్దార్ సందర్శించారు. తహసిల్దార్ మాట్లాడుతూ.. మండలంలోని పలు మీసేవ కేంద్రాల్లో ఉన్న నిర్వాహకులు నిబంధనలు అనుసరించి పనిచేయాలని నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలకు అనుగుణంగా మీసేవ సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మీసేవ కేంద్రాలు ప్రజల అవసరాలకు అనుగుణంగా నిబంధనలు పాటిస్తూ ప్రజా అవసరాలకు అనుగుణంగా మీసేవ కేంద్రాలను నిర్వహించాలని అన్నారు. ప్రజలకు అనుకూలంగా సేవలందించని మీసేవ కేంద్రాల అనుమతులను రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న జెసిబి సీజ్

– అనుమతులు లేని ఇసుక రవాణాపై ఎస్సై సీరియస్

– అక్రమ ఇసుక దళారులపై చట్టం ప్రకారం చర్యలు తప్పవు



**(ప్రజా జ్యోతి మార్చ్11 తలకొండపల్లి)** అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు చేపడతామని తలకొండపల్లి ఎస్సై ఎ శ్రీకాంత్ హెచ్చరించారు తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామ శివారులో అక్రమ ఇసుక తరలిస్తున్న విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం పోలీస్ సిబ్బంది తనిఖీ చేశారు తనిఖీలు భాగంగా పడకల్ శివారులో అక్రమించుగా తరలిస్తున్న ఒక జెసిపు ట్రాక్టర్ ఇంజన్ 20 టన్నుల ఇసుకను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తీసుకొని దళారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఎస్ శ్రీకాంత్ పేర్కొన్నారు అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్ట పరంగా చర్యలు చేపడతామని అక్రమ ఇసుక దళారులను ఎస్ఐ శ్రీకాంత్ హెరించారు.

# ఎన్నికల బాండ్ల వివరాలను వెంటనే బహిర్గతం చేయాలి

– సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్

– ఎస్బిఐ ప్రదర్శిస్తున్న కపటత్వాన్ని సిపిఐఎం ఖండిస్తుంది

– బిజెపికి సహాయపడే వైఖరిని ప్రదర్శిస్తుండడం సిగ్గుచేటు

– ఎస్బిఐ బ్రాంచ్ ముందు ప్ల కార్డులు ప్రదర్శన, నిరసన



**ఇబ్రహీంపట్నం, మార్చి 11 (ప్రజాజ్యోతి):** ఎన్నికల బాండ్ల వివరాలను వెంటనే బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికి కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న ఎస్బిఐ మొండి వైఖరి నిరసిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ లోని ఎస్బిఐ బ్రాంచ్ ముందు ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేసి స్థానిక ఎస్బిఐ మేనేజర్ కు మెమోరండం అందజేశారు. సిపిఎం తుర్క యాంజాల్ మున్సిపల్ కన్వీనర్ డి. కిషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశించినా ఎలక్ట్రోరల్ బాండ్ల విషయంలో ఎస్బిఐ ప్రదర్శిస్తున్న కపటత్వాన్ని, దాపరికాన్ని, పారదర్శకతని పాతరేసే విదానాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఐ ఎం) తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఒక జాతీయికరించబడిన బ్యాంకుగా ఉండి సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేసే విధానం ఎస్బిఐ కస్టమర్ల విశ్వాసం కోల్పోతోందని అన్నారు . 2022-23 ఆర్థిక సంవత్సరంలో బిజెపి పార్టీ ఎలక్షన్ కమిషన్ కి సమర్పించిన లెక్కల్లో తనకు రూ.2360.84కోట్ల వివరాలు రాగా, రూ.2120.06 కోట్లు ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో వొచ్చిందని తెలిపిందని అలాంటి విషయాన్ని బయట పెట్టమని సుప్రీంకోర్టు కోరితే సాంకేతిక సమస్యలను చూసి సాగదీసి పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ను దాటించి బిజెపికి సహాయపడే వైఖరిని ప్రదర్శిస్తుండడం సిగ్గుచేటని, ఎస్బిఐ యాజమాన్యం బిజేపి చేస్తున్న అవినీతి రాచకత్వాన్ని పెంచి పోషించే విధంగా తోడ్పడడం అత్యంత దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనుక వెంటనే ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామేల్, డి.జగదీష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె జగన్, ఇ.నర్సింహా, ఆలంపల్లి నరసింహ, ఏ రవికుమార్ నాయకులు ఏంజె ప్రకాష్ కరత్, బి.శంకర్, ప్రణయ్, మస్కు చరణ్, జె రుద్ర కుమార్, జీ .కుర్మయ్య సిహెచ్ ఎల్లేష్ వెంకన్న యం.విజయ్ కుమార్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

– యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎలమోని స్వప్న

– జిల్లా అడిషనల్ డీఇఓకు సీఐటీయూ ఆధ్వర్యంలో మెమోరాండం



**ఇబ్రహీంపట్నం, మార్చి 11 (ప్రజాజ్యోతి):** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా అడిషనల్ డీఇఓకు సీఐటీయూ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎలమోని స్వప్న మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కార్మికుల వేతనాలు, బిల్లులు నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఈ విషయమై ఎన్ని సార్లు అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన కరువైందని విమర్శించారు. గత నెల 28న కలెక్టర్ కార్యాలయం ముట్టడి సందర్భంగా రెండు మూడు రోజుల్లో వేతనాలు, బిల్లులు ఇస్తామని చెప్పారని కానీ ఎన్ని రోజులు గడుస్తున్న రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు సామాజికంగా బడుగు బలహీన వర్గాల కులాలకు చెందినవారని మధ్యాహ్న భోజన కార్మికుల పథకం 2002లో రాగా 2009 నుండి ఒక వెయ్యి రూపాయల వేతనం ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం 2023 జులై లో 2000 వేలు రూపాయలు పెంచారని అవి కూడా పెండింగ్ లో ఉన్నాయన్నారు. సమయానికి బిల్లులు రాక జీతాలు అందక కార్మికుల ఇళ్లు గడవడం లేదని అన్నారు. అప్పు చేసి ఉన్న బంగారం తాకట్టు పెట్టి కిరాణా షాప్ లో వస్తువులు తేవాల్సి వస్తుందని చెప్పారు. 4 నెలలు వేతనాలు, 5 నెలల పెండింగ్ బిల్లులు, 3 నెలల బ్రేక్ పాస్ట్ బిల్లులు ఇవ్వాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, యూనియన్ నాయకురాలు ఎస్ అలివేలు, జిల్లా నాయకులు పద్మ, అలివేలు, రాధ తదితరులు పాల్గొన్నారు.

## మహ్మదాపూర్ గ్రామంలో సీసీరోడ్డు పనులు ప్రారంభం



**హుస్నాబాద్, మార్చి 11 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలో ఈజీఎస్ నిధులు 10 లక్షలతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు సిసి రోడ్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం పనులను సోమవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ పిట్టల శ్రావణి హరిబాబు, టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, గ్రామ శాఖ అధ్యక్షులు సంఘ శ్రీధర్, గ్రామ సీనియర్ నాయకులు బద్దిపడిగా ఇంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, మామిడి తిరుపతి, దుద్దెడ తిరుపతి, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీల సెలవుల తర్వాత రీసెప్షన్ కేంద్ర ఏర్పాటు

– ప్రతి పాధిత భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :** మార్చి 11,2024 రానున్న లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ఈవిఎంల భద్రత, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్ర ఏర్పాటుకు ప్రతిపాదిత భవనాలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. మెదక్ నియోజకవర్గానికి సంబంధించి మండల కేంద్రంలో జూనియర్ కళాశాలను పరిశీలించి, చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల భద్రతకు గదులు, భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన చర్యల గురించి పరిశీలించారు. కాలేజీలకు సెలవులు ఇచ్చిన అనంతరం డిస్ట్రిబ్యూషన్ రిషిప్షన్ కేంద్ర ఏర్పాట్ల పనులు మొదలు పెట్టాలని,ఈవీఎంలు భద్ర పరచుటకు తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్, అదనపు ఈవీఎంలతో సహా భద్రపరచడానికి సరియైన హాల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈవీఎం కమీషనింగ్ కి అనువైన హాల్ ను ఏర్పాటు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, తహసిల్దార్ కే శ్రీనివాసరావు, సంబంధిత ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కమిషనర్‌ని సన్మానించిన సిపిఐ నాయకులు



**నారాయణ్ ఖేడ్ మార్చ్ 11(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్, దారం శంకర్, మున్సిపల్ కమిషనర్ జగన్ జీవన్ గారికి సన్మానించడం జరిగింది.సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్న ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమం కౌన్సిలర్లు హనుమంతు పండరి యాదవ్ సిపిఐ నాయకులు చిరంజీవి ఇస్సాక్ ఎంపీటీసీ పైడిపల్లి ఎంపీటీసీ సురేష్ నగేష్ పండరి తదితరులు పాల్గొన్నారు

# మేమంతా మోదీ కుటుంబ సభ్యులమే

– బీజేపీ మండల అధ్యక్షుడు యెన్నం అనిల్ రెడ్డి



**కల్హేర్ మార్చ్ 11(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కాల్హేర్ మండల కేంద్రంలో సోమవారం చౌరస్థలో బిజెపి మండల అధ్యక్షుడు యెన్నం అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అర్జేడి నేత లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మోదీకి మద్దతుగా కల్హేర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు యెన్నం అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో “మోదీ మా అన్న. మేము మోదీ కుటుంబ సభ్యులం” అంటూ ప్లకార్డ్స్ ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు యెన్నం అనిల్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు మోదీని కుటుంబ సభ్యునిగా భావిస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న మోదీ పట్ల లాలూప్రసాద్ యాదవ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని అన్నాను. మోదీ మేరా భారత్ – మేరా పరివార్ అనే భావనతో జీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సంగమేశ్వర్, సాయిలు , చంద్రయ్య, పండరి, అరవింద్, చంద్రశేఖర్, రాజు, నవీన్, రమేష్, అనిల్, నవీన్, విఠల్, సాయి, గోపాల్ పాల్గొన్నారు.

## నూతన గుడి నిర్మాణానికి విరాళం అందజేసిన జెడ్పీటీసి పబ్బ మహేష్ గుప్తా



**శివంపేట ప్రజాజ్యోతి:**శివంపేట మండలం మగ్దూంపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడికి ప్రముఖ సంఘ సేవకులు శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి గుడికి 51వేల రూపాయలు విరాళంగా అందజేశారు,గుడి నిర్మాణానికి అన్ని రకాలుగా సహాయం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమ అశోక్,కత్తి గిరిబాబు,కత్తి నర్సింలు,కత్తి శ్రీనివాసు,కత్తి హనుమంతు,కత్తి స్వామి,కత్తి చెన్నయ్య,కత్తి కృష్ణ,కత్తి రాజశేఖర్,కత్తి రాజు,షేక్ సాబేర్,ఎండి షాబుద్దీన్ ఎండి హర్షద్,సోము కుమార్,గ్రామ ప్రజలు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**శివంపేట ప్రజాజ్యోతి:**శివంపేట మండలం మగ్దూంపూర్ గ్రామంలో మాజీ వార్డు సభ్యుడు ఎండీ నజీరుద్దీన్ అనారోగ్యంతో మరణించడం జరిగింది, సన్నిహితుల ద్వారా విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,వారి సొంత నిధుల నుండి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సోమ అశోక్,కత్తి గిరిబాబు,కత్తి నర్సింలు,కత్తిశ్రీనివాసు,కత్తి హనుమంతు,కత్తి స్వామి,కత్తి చెన్నయ్య,కత్తి కృష్ణ,కత్తి రాజశేఖర్,కత్తి రాజు,షేక్ సాబేర్,ఎండి షాబుద్దీన్,ఎండి హర్షద్,సోము కుమార్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి11** మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామపంచాయతీకి ఎన్ఆర్ఈజీఎస్ నిధులలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరయ్యాయి సోమవారం రోజున గ్రామంలోనీ హనుమాన్ టెంపుల్ ఆలయం వద్ద సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మండలంలోసిసి రోడ్ల నిర్మాణానికి ఒక కోటి 42 లక్షల రూపాయలుమంజూరు కావడం జరిగిందన్నారు సిసి రోడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్ జడ్పిటిసి కవిత అమర్ సింగ్ మండల ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ పంచాయతీరాజ్ డి ఈ అమరేష్ ఎ ఈ ప్రభాకర్ ఏపీవో పుణ్యదాస్ స్థానిక ఎంపిటిసి కవిత కిషన్ నాయక్ మాజీ సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డి ఉ ప సర్పంచ్ ఫారుక్ గ్రామ ప్రముఖులు బాలా గౌడ్ రఘు కృష్ణ వీరారెడ్డి దుర్గయ్య నర్సింలు సత్యా గౌడ్ నరస గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా వివాహ వార్షికోత్సవం వేడుకలు



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండల కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల గణేష్ %డ% రాజేశ్వరి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శాలువాతో సన్మానించిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా. ఈ కార్యక్రమంలో బిజిలిపురం సత్తయ్య,వజ్జ శ్రీను,వంజరి గౌరీ శంకర్,వంజరి నాగభూషణం, ఆనంద్ రావు,దేవన బోయిన కృష్ణ, సరిగారి నారాయణ,మీయ్యడి వెంకటేష్,జంగం నాగేష్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,లస్కర్ ఆంజనేయులు,ఇసుగారి అరుణ్, షేక్ అలీ,ముద్దగాళ్ల ముత్యాలు, బాసంపల్లి ప్రభు లింగం,ఈసారపు రాజు గౌడ్,ఇసుగారి శ్రీను,కాముని నాగేష్,కమ్మరి ఆచారి,సోను,అల్లాపురం రాజు, సాకలి శ్యామ్,బొట్టు శీను,పిఎన్జి యువసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.రాబోవు రోజులల్లో వారాల గణేష్ ఉన్నత పదవులు పొందాలని మనసారా భగవంతున్ని కోరుకుంటున్నలు పిఎన్జి యువసేన సభ్యుల బృందం తెలిపారు,

# ఎమ్మెల్సీ నామినేషన్ దాఖలు చేసిన నవీన్ కుమార్ రెడ్డి

**మహబూబ్ నగర్ మార్చి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఎమ్మెల్సీ ఉప ఎన్నికల బరిలో బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గా మాజి జెడ్పీ వైస్ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి సోమ వారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి నాయక్ కు సమర్పించారు.



# కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ బరిలో మన్నె జీవన్ రెడ్డి



**మహబూబ్ నగర్ మార్చ్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ బరిలో మన్నె జీవన్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ రవి నాయక్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. కల్వకుర్తి ఎమ్మెల్యేగా కశిరెడ్డి నారాయణరెడ్డి గెలుపొందడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయగా ఆ స్థానానికి ఉపఎన్నిక నిర్వహిస్తున్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి:సిఐ సోమ నర్సయ్య







**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి11:** నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన రేనీవట్ల, మోమినాపూర్, పెదిరపాడు గ్రామాలలో సిఐ సోమ నర్సయ్య ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు ఈరోజు సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని సిఐ తెలిపారు. పార్లమెంట్ ఎలక్షన్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఎస్సై రామ్ లాల్, కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలులేని గ్రామాలుగా మార్చాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి11:** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని ఐసిడిఎస్, ఐసిపిఎస్, డిహెచ్ఈడబ్ల్యూ, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాల ఉద్యోగులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి జిల్లాలో బాల్యవివాహాలు లేని గ్రామాలుగా మార్చాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటుచేసిన బచ్ పన్ బచావో ఆందోళన్ టీం సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో బడి బయట ఉన్న సుమారు 2 వేల మంది బాలికలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించి వారి వివరాలతో కూడిన జాబితాను తయారు చేయాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటుచేసిన 324 బాలిక మండలి కమిటీల సమావేశాలను ఎజెండాతో నిర్వహించాలన్నారు.గ్రామాలు, మండలాల వారిగా సమావేశాలు నిర్వహింపజేసి బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో బచ్ పన్ బచావో ఆందోళన్ రాష్ట్ర సమన్వయకర్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా స్థాయిలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి, జిల్లా స్థాయిలో వివిధ శాఖల అధికారులను అందులో భాగస్వాములను చేయాలని కలెక్టర్ ను కోరారు. అలాగే గ్రామస్థాయిలో అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శుల సహకారం ఉండేలా ఆదేశాలు జారీ చేయాలని ఆయన కలెక్టర్ ను కోరారు. ఏదైనా గ్రామంలో బాల్య వివాహం జరుగుతుంటే చైల్డ్ ప్రొటెక్షన్, హెల్ప్ లైన్ టీమ్ సభ్యులు ఆ పెళ్లిని ఆపేందుకు వెళ్తే ఆయా కుటుంబాల సభ్యులు గొడవ పడుతున్నారని, అదే గ్రామపంచాయతీ కార్యదర్శి సహకారంతో వెళ్తే గొడవలు జరిగేందుకు ఆస్కారం ఉండదని సమన్వయకర్త వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే జిల్లాలో ఇకపై జరిగే పెళ్లిలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకునేలా అవగాహన కల్పించాలని, ఆధార్ కేంద్రాలలో వయస్సు పెంచి ఆధార్ కార్డు జారీ చేయకుండా ఆధార్ కేంద్రాల నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేయాలని ఆయన కలెక్టర్ కు విన్నవించారు. ఆయా అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో డి డబ్ల్యూ ఓ నరసింహారావు, ఐసిపిఎస్ లాయర్ కవిత, సిబ్బంది కరిష్మా, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం పౌరసత్వ సవరణ చట్టం అమలు చేయడం గొప్ప నిర్ణయం

– హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు చుంచు శ్రీకాంత్



**జనగామ మార్చి 11(ప్రజాజ్యోతి):–** కేంద్ర ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం అమలు చేస్తూ గెజిట్ విడుదల చేయడం సంతోషంగా ఉందని జనగామ జిల్లా హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు చుంచు శ్రీకాంత్ అన్నారు. సోమవారం శ్రీకాంత్ మీడియా తో మాట్లాడుతూ పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లలో హింసకు గురై మన దేశానికి శరణార్థులుగా వచ్చే హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు బౌద్ధులు, పార్శీలకు ఈ పౌరసత్వ సవరణ చట్టం ద్వారా మనం భారతదేశంలో శనర్థులుగా వచ్చి సంతోషంగా జీవించడానికి ఇది ఒక గొప్ప అవకాశం అని. వివిధ కారణాలతో హింసకు గురవుతున్న హిందువులకు భారతదేశం ఒకటే హిందూ దేశంగా ఉంది అని, వీరిని ఆశ్రయం కల్పించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, వినయ్, విగ్నేష్ పటేల్, అరుణ్, అను ప్రసాద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు కూలి 600 చెల్లించాలి

– జిల్లా సిపిఎం పార్టీ డిమాండ్

**రాజన్న సిరిసిల్ల, మార్చి 11, (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్నటువంటి ఉపాధి కూలీలకు ఈ కేంద్ర ప్రభుత్వం 600 రూపాయలు చెల్లించాలని జిల్లా సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకొని పనిచేసే ప్రదేశంలో నీటి వసతి, టెంటు సౌకర్యం, మెడిసిన్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా వారు చేస్తున్న పనికి వారికి వస్తున్న డబ్బులు వారి కుటుంబ పోషణకు ఏ మూల సరిపోవడం లేదని, కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని ఉపాధి హామీ కూలీలకు కనీస కూలి 600 రూపాయలు వచ్చే విధంగా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్, ఉపాధి హామీ కూలీలు కనకయ్య, రవి, కన్నం మల్లేశం, సత్తిరెడ్డి, మహిళా ఉపాధి కూలీ కార్మికులు పాల్గొన్నారు.

